## నవోదయకు దరఖాస్తు చేసుకోండి : జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరాకిని గానే 6వ తరగతిలో ప్రవేశం కోసం ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కోరేటువంటి అభ్యర్థులు ప్రస్తుతం 5వ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలోనే చదువుతూ ఉంటూ అభ్యర్థుల అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలో ఉండాలన్నారు. అసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవాలన్నారు. నప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధృవపత్రం నివాస దృవపత్రం, అభ్యర్థి, ఫోటో, అభ్యర్థి సంతకంను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 16 చివరి తేదీ అని తెలిపారు. ప్రవేశ పరీక్ష జనవరి 18న ఉమ్మడి మెదక్ జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కోసం బాలల అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ, మహిళ, శిశు, వికలాంగ, వృద్దులశాఖ అధికారి సి. హెచ్. శారద తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమశాఖ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 6 నుంచి 18 యేండ్లలోపు బాల బాలికలు అర్హులు 2024 నాటికి 18 సంవత్సరాల నిండి ఉండాలన్నారు. సాంస్కృతిక కలలు, క్రీడలు, సమాజ సేవ, పాండిత్యం, సాహసరంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలలు సంబంధిత సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపికైన బాలలకు డిసెంబర్ 26న వీర్ బాల్ దివాస్ పురస్కరించుకొని ఈ అవార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు దారులు హెచ్‌టిపి.//ఎడబ్ల్యు ఎఆర్‌డిఎస్. జివోవి. ఐఎన్ వెబ్ సైట్‌లో 31 ఆగస్టులోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



కాశీపూర్ కేజీబీవిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## కెజిబివిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కంది, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం పరిసరాలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యంపై, విద్యా బోధన, భోజనంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బోధనలో నూతన పద్దతుల ద్వార బోధించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్‌బధన సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాలలో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు విద్యార్థులు గురికాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సిసి కెమెరాల సహాయంతో నిందితులను త్వరగా పట్టుకోవచ్చు : ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** సీసీ కెమెరాల సహాయంతో నిందితులను త్వరగా పట్టుకోవచ్చని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కొల్చారం పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనికీ చేసి పరిసరాలను పరిశీలించారు. సిబ్బంద పనితీరును ఎస్ఐ మహమ్మద్ గౌస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఏడు పాయల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, హాత్యోదంతాలు వెలుగు చూస్తున్నాయని, ప్రతి సంవత్సరం 20 నుంచి 25 కేసులు నమోదు అవుతున్నాయరి, ఇలాంటి సంఘటనలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఏడుపాయలకు సందర్శనకు వచ్చే భక్తులకు అవగాహన కల్పించాలని, ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించి అక్కడ సిబ్బందిని నియమిస్తామని అన్నారు.
అపరిచిత వ్యక్తులకు పాత సెల్ ఫోన్స్ అమ్మవొద్దు

## సైబర్ నేరాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

**సిపి అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
అపరిచిత వ్యక్తులకు పాత సెల్ ఫోన్స్ అమ్మవొద్దని.. సైబర్ నేరాలకు కేటుగాళ్లు పాల్పడుతున్నారని డా॥సీపీ అనురాధ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందన్నారు. డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనూనిస్తున్నారని తెలిపారు. ప్రజలు పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక వేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారు అని తెలిపారు. సైబర్ కేటుగాళ్ల ముఠాల వలన అమాయక ప్రజలు తమ కష్టార్జితం ద్వారా సంపాదించిన డబ్బును కోల్పోతున్నారని ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లకు గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మవొద్దని సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రత్తంగా ఉండాలన్నారు.

## క్రీడల్ని.. క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తాం

**రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** క్రీడల్ని.. క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తామని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాత్రి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా క్రీడల్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ 324 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ మేరకు వ్యాయామ విద్యా ఉపాధ్యయుల సంఘం ఉపాధ్యక్షులు జంగపల్లి వెంకటనర్సయ్య నాయకులు బాబు, శ్రీనివాస్, యోగా అసోసియోషన్ ఉపాధ్యక్షులు సిద్దార్థరెడ్డి, బూట్ల రాజమల్లయ్య, సత్యనారాయణరెడ్డి క్రీడలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని పటిష్ట పరచాలనే ఉద్దేశంలో ప్రభుత్వం ఉందన్నారు. క్రీడాకారుల కోసం హుస్నాబాద్‌లో మినిస్టేడియం, స్విమ్మింగ్‌ఫుల్ నిర్మాణాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## పురుగుల మందు డబ్బాతో మహిళా రైతు నిరసన

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రైతుల ధర్నాలో ఉద్రిక్తత నెలకొంది. తనకు రూ. 70 వేల రుణమాఫీ కాలేదని కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు పురుగుల మందు డబ్బాతో ధర్నాలో పాల్గొన్నారు. అన్ని అర్హతలు ఉన్న తనకు 70 వేల రూపాయల రుణమాఫీ కాలేదని, తాను ఆత్మహత్య చేసుకుంటానని పురుగులు మందు తాగేందుకు ప్రయత్నించారు. వెంటనే స్పందించిన పోలీసులు మహిళ చేతిలోని పురుగుల మందు డబ్బాను తీసుకొని మహిళా రైతుకు నచ్చజెప్పారు.



పురుగుల మందు డబ్బాతో మహిళా రైతు

# దేశంలోనే చరిత్రాత్మకం 'రుణమాఫీ'

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**వర్గల్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో అమలు చేస్తున్న రూ.2 లక్షల పంట రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గౌరారంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఈ పథకం వర్తింపజేస్తుండగా, జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి రైతుకు పంట రుణమాఫీ వర్తిస్తుందని, ఇందులో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అయితే వివిధ కారణాలతో మిగిలిపోయిన రైతుల వివరాలు సేకరించాలని ఇప్పటికే వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే రూ.2 లక్షల పంట రుణమాఫీ అమలు చేస్తున్నందున గతంలో ప్రకటించిన మేరకు మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామాను ప్రజలే కోరుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికాబద్దంగా ఆరు గ్యారెంటీలు పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి ప్రజలు రుణపడి ఉంటుండగా, మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ఎలాంటి తప్పు లేదన్నారు. రాష్ట్రంలో 10 ఏళ్ళ పాటు అధికారం వెలగబెట్టిన కెసిఆర్ మరి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని నిలదీస్తూ ఇందు కోసం సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, నేతలు బాల్‌నర్సయ్యగౌడ్, భానుప్రసాద్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సందీప్‌రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్



పోచారంలో పంచాయతీ కార్యదర్శి తీరుపై విచారణ చేస్తున్న ఎంపిడిఓ

## పంచాయతీ కార్యదర్శిపై ఎంపిడిఓకు ఫిర్యాదు

**-గ్రామంలో విచారించిన ఎంపిడిఓ**

**పుల్కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** గ్రామంలో అభివృద్ధి పనులను ప్రోత్సాహించాల్సిన పంచాయితీ కార్యదర్శి రాజకీయాలను ప్రోత్సాహిస్తున్నాడంటూ గ్రామస్థులు ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పోచారం గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి విధులలో నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయాలు చేస్తున్నాడంటూ గ్రామస్థులు ఎంపిడిఓకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఎంపిడిఓ ఆనంద్ మేరికి గ్రామానికి చేరుకుని ప్రజల నుంచి వివరాలు సేకరించారు. గ్రామంలో గత ఐదేళ్లుగా పరిశుభ్రత పట్ల అలక్ష్యంగా ఉండటం, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాడని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామంలో కొందరిని అన అనుచరులుగా మార్చుకుని రాజకీయాలు చేస్తున్నాడని, పంచాయితీ కార్మికులకు అందించాల్సిన వేతనాలు సక్రమంగా పూర్తి స్థాయిలో అందించకుండా కోతలు విధిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నాడన్నారు. తనకు అనుచరులుగా ఉన్న వారిని పంచాయితీ కార్మికులకు నమోదు చేసి వారు పంచాయితీలో ఎలాంటి పనులు చేయకున్నా వేతనాలు అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శిని వెంటనే బదిలీచేయాలని గ్రామస్థులు ఎంపిడిఓకు వినతిచేశారు. గ్రామంలో చేపట్టిన విచారణలో ఎంపిఓ శ్రీకాంత్, పిఆర్ఏఈ శశికుమార్ ఉన్నారు.

## మొక్కల రక్షణ అందరి బాధ్యత

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉప తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో దామోదర్ అన్నారు. గురువారం ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో నాటుదాం-ఒక మొక్క అమ్మ పేరుమీద భాగంగా మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు రహదారుల వెంట, పాఠశాల ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటాలని ఆయన సూచించారు.

## ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** గ్రామాలలోని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అంగన్‌వాడీ టీచర్లకు జిల్లా ఎన్నికల శిక్షణ అధికారి వరప్రసాద్ సూచించారు. గురువారం చిన్నశంకరంపేటలో ఉప తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి వారికి అవగాహన కల్పించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో సర్వే నిర్వహించాలన్నారు. కొత్తగా చేర్చాల్సిన ఓటర్ల తప్పులను సరిదిద్దడం వంటి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. సర్వేను ఆగస్టు 10వ తేదిలోగా పూర్తి చేసి సమర్పించాలని వారిని ఆదేశించారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల శిక్షణ అధికారి వరప్రసాద్



మాట్లాడుతున్న డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్

## వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నాయకులు

**డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు వరి వేస్తే ఉరి అన్న నాయకులు నేడు రైతుల పేరుతో ధర్నాలంటూ డ్రామాలాడుతున్నారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నంత కాలం రైతులను పట్టించుకోకుండా అధికారం కోల్పోగానే రైతుల పేరిట ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. 2014 మొదటి ఎన్నికల్లో అధికారంలోక రాగానే రూ.లక్ష రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి 10 యేండ్లు గడిచిన రుణా మాఫీ చేయకుండా రైతులను మోసం ఘనత ఆ పార్టీకి దక్కుతుందన్నారు. రైతులకు బేడీలు వేసిన ఘనత కూడా బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. రైతుల పేరుతో బిఆర్ఎస్ ఎన్ని డ్రామాలు ఆడిన రైతులు, ప్రజలు నమ్మె స్థితిలేలేరన్నారు. కొంత మంది రైతులకు సాంకేతిక లోపంగా మూలంగా రుణమాఫీ కాలేదని త్వరలోనే అర్హులైందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందన్నారు. రుణమాఫీ కానీ రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలే తప్ప బిఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపొవద్దన్నారు. సమావేశంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, నాయకులు రాజేష్, సంపత్, భూపతిరెడ్డి, సురేందర్, కనకయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సారూ...మమ్మల్ని విడిచి వెళ్లొద్దు

**విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయుల భావోద్వేగం**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** విద్యార్థి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి ఎదుగుదలలో గురువుల పాత్ర ఎనలేనిది. విద్యాబుద్దులను నేర్పించే క్రమంలో గురువులు విద్యార్థులతో ఆత్మీయ బంధం ఏర్పడుతుంది, తమకు ఎంతో ప్రేమగా పాఠాలు చెప్పే టిచర్ తమను వదిలి వెళ్తుంటే ఆ చిన్ని హృదయాల బాధ కన్నీటి ధారగా మారింది. వారితో వారి తల్లితండ్రులు కూడ బావోద్వేగానికి లోనయ్యారు. మండల పరిధి మల్లుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, నరేష్‌లు ఇటీవల జరిగిన బదీలలో వేరే ఊరికి వెళ్లారు. గురువారం గ్రామస్తులు, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల పాదాలకు క్షీరాభిషేకం చేశారు. తమను విడిచి వెళ్లకూడదని, మా పాఠశాలలోనే ఉండాలని విద్యార్థులు బోరున విలపించారు. పాఠశాలకు బదిలిపై వచ్చిన ఉపాధ్యాయులు భాగ్య, మాదవిలు మీకు మంచి పాఠాలను బోధిస్తారని, మీ భాగోగులను చూసుకుంటారని విద్యార్థులకు నచ్చచెప్పి పాఠశాల నుండి వారు వెళ్లిపోయారు.



ఉపాధ్యాయులను ఆలింగనం చేసుకొని రోదిస్తున్న విద్యార్థులు

# ఆకట్టుకునే తెలంగాణ ప్రకృతి, సాంప్రదాయాలు

**మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు22 ప్రభాతవార్త:**
తెలంగాణ పర్యావరణ, పర్యాటక కార్యకలాపాలు, ప్రకృతి శిబిరాలు, అద్భుత ప్రతిభా పాటవాలు నేర్పిస్తాయని యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి బృందం మిస్టర్ పాల్ గ్రోవ్, క్లర్క్, సెనేట్ అప్రాప్రియేషన్స్ కమిటీ కొనియాడారు. మెదక్ జిల్లా నర్సాపూర్, పోచారం, మెదక్ అడవుల పరిశీలన. గురువారం మెదక్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి నర్సాపూర్, పోచారం, మెదక్ అడవులను పరిశీలించి డ్రైగ్రో ఫారెస్ట్రీ, ఫారెస్ట్ యాక్టివిటీస్, ప్లాంటేషన్ యాక్టివిటీస్, టూరిజం యాక్టివిటీ సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, పర్యాటక, అడవితోటల కార్యకలాపాలు ప్రకృతి సంపద అద్భుత ప్రతిభను చూపిస్తాయని ప్రకృతిసంపద సంస్కృతి సాంప్రదయాలు పర్యాటకులను ఆకర్షిస్తాయని కొనియాడారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ అర్థం చేసుకోవడానికి ఆవరణ, పర్యాటక కార్యకలాపాలు, ప్రకృతి శిబిరాలు, అడవుల గురించి అటవీ అగినన వంటి నిర్వహణ కార్యకలాపాలు గైని సాయిలు, రిజనల్ డైరెక్టర్ తెలంగాణ జట్టులో భాగమై సుదీర్ఘంగా మెదక్ జిల్లా అటవీ సంపద గురించి వివరించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కమిటీ సభ్యులు సమావేశమై మెదక్ జిల్లా క్షేత్రస్థాయిలో అటవీ కార్యకలాపాలు, ప్లాంటేషన్ టూరిజం అన్ని అంశాలలో ప్రథమంగా ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవుల పునురుద్ధరణ, అగ్ని ప్రమాదాల నిరోధించడం, అడవులను పెంచడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అటవీ వనరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ పేదల జీవనోపాధియని ఉపయోగపడుతున్నాయని వివరించారు. ఈ పర్యటనలో పాల్ డారెమాకర్, రాష్ట్రం, డిపార్ట్‌మెంట్ సేనేట్, మార్క్ టెగెన్‌ఫెల్డ్, డైరెక్టర్ జనరల్ డెవలప్‌మెంట్ కార్యాలయం, యూఎస్ఏఐఈ ఇండియా వర్గీస్ పాల్, సి. శర్వణన్, ఐఎఫ్ఎఫ్ చీఫ్ కన్వజర్వేటర్, డిప్యూటీ డైరెక్టర్, జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ యూఎస్ఏఐడి ఇండియా, ఫారెస్ట్ ప్లస్ బృందం డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫన ఆశిష్ రాజ్, పార్టీ డిప్యూటీ చీఫ్, గైని సాయిలు, రీజనర్ డైరెక్టర్ తెలంగాణ, డాక్టర్ ఉజ్వల్ ప్రధాన్, పార్టీ చీఫ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్



ఝరాసంగంలో సత్రం ముందు చెత్తను, మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్న పంచాయితీ కార్యదర్శి సరస్వతి

'వార్త' ప్రభావం

## ఝరాసంగంలో చెత్త తొలగింపు

**ఝరాసంగం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి కొత్త సత్రం పరిసరాలను అపరిశుభ్రంగా మారడం, కాలువలు నిండి రోడ్లపై ప్రవహించడాన్ని 'ప్రభాతవార్త' గురువారం ప్రచురించిన ఝరాసంగంలో భారీ వర్షం-నిండిన కాలువలు కథనానికి అధికారులు స్పందించారు. కొత్త సత్రం పరిసరాల్లోని ముగురుకాల్వలను పరిశుభ్రం చేయించడంతోపాటు రోడ్డుపై చెత్తను పంచాయితీ కార్యదర్శి సరస్వతి పంచాయితీ కార్మికులతో తొలగింప చేయించారు. సత్రం పరిసరాలను పరిశుభ్రంగా మారడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టండి : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలుచేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరబాద్‌లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో పాటు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే గూడెం మహిప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలే యాదయ్య, లక్ష్మీ కాంతారావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరుల సీఎం రేవంత్‌రెడ్డినని కలిసి వర్గీకరణపై చర్చించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వర్గీకరణ విధానాన్ని అమలు చేస్తే దళిత జాతికి పూర్తి న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

## రుణమాఫీపై కాంగ్రెస్‌ది పొంతనలేని మాటలు

**-బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం పొంతనలేని మాటలు మాట్లాడుతుందని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్‌లో గురువారం హెడ్‌పోస్ట్ ఆఫీస్ వద్ద రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించం జరిగింది. ముందుగా మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పార్టీ పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ ఆంజనేయులు, నాయకులు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. లక్షలాది మంది రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందేవిధంగా బిఆర్ఎస్ తరపున ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకిచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీది కృష్ణాగౌడ్, లింగారెడ్డి, కండెల సాయిలు, జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, విశ్వం, రాజు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, చంద్రకళ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలాగౌడ్, రైతుబంధు మాజీ మండలఅధ్యక్షుడు గడీల శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రం, నాయకులు చింతల నర్సింలు, ప్రభురెడ్డి, సాంగ శ్రీకాంత్, సాప సాయిలు, ముకుందం, పాపయ్య, రుక్మాచారి, అర్జున్, ఫాజిల్, సాయాగౌడ్, కృష్ణాగౌడ్, సాయిలు, కిరణ్, అర్జున్, చందు పాషా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన నారాయణరావుపేటలో గురువారం చోటు చేసుకుంది. సిద్దిపేట రూరల్ పోలీసులు అదించిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణరావుపేట గ్రామానికి చెందిన రాజు(46) నల్ల రత్నాకర్‌రెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన నర్సింలు పొలం దున్నడానికి ట్రాక్టర్ తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆగి ఉన్న ట్రాక్టర్ గేర్‌లో ఉండగా ఆన్ చేయడానికి ప్రయత్నించడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక టైర్ రాజుపై నుంచి వెళ్లడంతో వెంటనే చికిత్స కోసం సిద్దిపేటకు తరలించారు. చికిత్సపొందు రాజు మరణించారు. రాజు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**నంగునూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని రాజగోపాల్‌పేట ఎస్ఐ అసిఫ్ అన్నారు. గురువారం రాజగోపాల్‌పేట ఎస్ఐ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన కోల ప్రభాకర్‌గౌడ్, బద్దుల యాదగిరిలు ఎలాంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో దొంగతనంగా అక్కెన్నపల్లి పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నంగునూర్ శివారులో ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించి వారిపై సుమోటో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.



పోలీసు స్టేషన్‌కు తరలించిన ఇసుక ట్రాక్టర్లు

## పాతబస్తీ దూద్‌బౌలికి బస్సులు పునరుద్ధించాలి

### -మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్

**చార్మినార్,ఆగష్టు 22 ప్రభాతవార్త :** కరోనా సమయంలో హైదరాబాద్ పాతబస్తీ దూద్‌బౌలి ప్రాంతానికి నిలిపి వేసిన ఆర్‌టిసి బస్సులను తిరిగి పునరుద్ధం చాలని కోరుతూ గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్) వినతి పత్రం అందజేశారు.కరోనా మహమ్మారి రాక ముందు పాతబస్తీ దూద్‌బౌలి ప్రాంతానికి దూద్‌బౌలి నుంచి దిల్‌షుక్‌నగర్ వరకు 72డి/బి,సికింద్రాబాద్ వరకు 8 డి/బి,అదే విధంగా దూద్‌బౌలి నుంచి కోఠీ వరకు 73 నెంబర్లు గల ఆర్టీసీ బస్సులు నడుస్తుండేవని,కరోనా తర్వాత ఈ మూడు రూట్లలో ఒక్క బస్సు కూడ నడవ నందున దూద్‌బౌలి వాసులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని రాజేష్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ విషయమై మంత్రి ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని,సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని మంత్రి హామి ఇచ్చారని పులిపాటి రాజేష్ కుమార్ తెలిపారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని అన్ని పాఠశాలలో నిర్వహించాలి : డిఇఓ ఆర్ రోహిణి



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా విదానయశాఖాధికారిణి ఆర్.రోహిణి

**చార్మినార్,ఆగష్టు 22 ప్రభాతవార్త :** జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి అన్నారు.ఆగష్టు నెల 23వ తేదీన జరగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి జాతీయ అంత రిక్ష దినోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగష్టు నెల 23వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని తప్పకుండ నిర్వహించాలని తెలియజేశారు.కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డిఇఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా సైన్సు అధికారి సి.ధర్మేందర్ రావు,ప్లేన్‌టోరి సొసైటి ఇండియా డైరెక్టర్ ఎన్.రఘునందన్ కుమార్,నవం ఫౌండేషన్ ప్రాజెక్టు అధికారి శ్రావణ్ కుమార్,సమగ్ర శిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారులు ఉమ,ఖానీజా ఫాతిమాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిటీ కళాశాల చౌరస్తాలో అన్నదానం




కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్,యాదవ్ సంఘాల ప్రతినిధులు

**మైలార్‌దేవ్‌పల్లి,ఆగష్టు 22 ప్రభాతవార్త :** సంఘ సేవకుడు గోపాల శంకరయ్య యాదవ్ వర్దంతి సందర్భంగా గురువారం పాతబస్తీ సీటీ కళాశాల చౌరస్తా తాటిమైసమ్మ మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన తండ్రి గోపాల శంకరయ్య యాదవ్ పేరు మీద పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.గోపాల శంకరయ్య యాదవ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాసన యాదవ్,కమల్ కిశోర్ శర్మ,నీరజ్ శర్మ,బిఆర్ఎస్ నాయకులు గోపీ యాదవ్,మల్లేష్ యాదవ్‌తో పాటు యాదవ్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన



హోమం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**నిజాంపేట్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూలో నాగశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పున: నిర్మాణ పనులకు గ్రామ పెద్దలు కొలన్ లీడర్ నర్సింహారెడ్డి, కోలన్ జనార్ధన్ రెడ్డి, కోలన్ రాజ్ మోహన్‌రెడ్డి, కోలన్ రుక్మారెడ్డి, కోలన్ జైరంరెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ దేవాలయం ఎంతో మహిమాన్వితంగా దినదినాభివృద్ధి చెందుతుందని, ఈ అలయ పున: నిర్మాణ పనులను తిరిగి తన చేతుల మీదుగా చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురునాథ్, చుక్క సత్యనారాయణ, మురళి, మధు, సమ్మిరెడ్డి, నవీన్, బాల, నాగరాజు, శ్రీలత, పద్మ, నిర్మల, ప్రకాష్ జగన్ మోహన్‌రావు, జిఎస్ఎన్‌రావు, సత్యనారాయణ, వీరరెడ్డి, మహేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఐక్యత కోసం అహర్నిశలు కష్టపడతా

### - జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడిగా నియమిత పత్రంను అందుకుంటున్న శ్రీనివాస్ ముదిరాజ్.

**నార్సింగి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ముదిరాజ్‌ల ఐక్యత కోసం అహర్నిషలు కష్టపడుతానని రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ చేతుల మీదుగా ఉపాధ్యక్ష నియామక పత్రంను శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని బిసిలందరిలలో ముదిరాజ్‌ల జనాభాను ఎక్కువగా ఉందని, అయినా రాజ్యాధికారంలో వెనుకబడిపోయామన్నారు. విద్యా, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ముదిరాజ్‌లను అన్ని పార్టీలు వాడుకొని వదిలేయడం వల్ల, ముదిరాజ్‌లలోని అనైక్యత వలన ఇన్నాళ్లు వెనుకబటుకే గురయ్యామన్నారు. గ్రామాలలో నేటికీ ముదిరాజ్ బిడ్డలు చదువులకు దూరంగా ఉంటూ ఇతర పనులు చేసుకుంటున్నారన్నారు. పేద ముదిరాజ్‌ల విద్యాభ్యాసం కోసం ముదిరాజ్ సంఘం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. జిల్లా మొత్తం తిరిగి కుల సభ్యులలో ఐక్యతను పెంచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి : జక్కుల మహేశ్వర్‌రెడ్డి

**కంటోన్మెంట్,ఆగష్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి మాండ్ చేశారు. గురువారం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పిలుపు మేరకు గురువారం బోయిన్‌పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన ఎండగట్టారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హసీన్‌ఖాన్, మీనా భానుస్కర్, పద్మ, విజయ్, హరీఫ్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం కోసం చెరువు పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్

**ఎల్.బి.నగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** నాగోల్ చెరువులో వినాయక నిమర్జనం కొరకు సౌకర్యాల ఏర్పాట్లను గురువారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్ పరిశీలించారు. నాగోల్ కొలనులో వివిధ ప్రాంతాల నుండి వచ్చే వినాయకుల నిమర్జనానికి సంబంధించిన సౌకర్యాలను ఏర్పాట్లు చెయ్యాలని పోలీసు శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని, విద్యుత్‌శాఖ అధికారులు వైర్ల పట్ల పలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయం పనిచేస్తే వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జగదీష్, సిఐ సుధీర్‌కృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్, ఈఈ రమేష్‌బాబు, ఏఈ రాకేష్, శ్రీనివాస్, నాయకులు సంజీవ ఒడ్డి, రావుల శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, నవీన్, సంతు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు, వీధికుక్క కాటు నివారణ చర్యలపై అవగాహన



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్

**ఎల్.బి.నగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అధ్యక్షతన కుక్కకాటు నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కు క్కకాటు నియంత్రణ, పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ ప్రక్రియ 100 శాతం,వీధి కుక్కల కాటు నియంత్రణ, రేబిస్‌వ్యాధి నివారణ కొరకు సంబంధించిన అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాప్రా, ఉప్పల్, హయత్నగర్, ఎల్‌బినగర్, సరూర్‌నగర్ సర్కిల్స్ డిప్యూటీ కమిషనర్లు, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు, సీనియర్ ఎంటో మోలోజిస్ట్, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ), పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డు

**నార్సింగి, ఆగష్టు 22 ప్రభాతవార్త :** పదేళ్ల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డుపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళితే... గండిపేట మండలం కోకాపేట సన్‌షైన్ అపార్టుమెంట్‌లో రనాజ్‌టయే సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఈ అపార్టుమెంట్‌లోని ఐదో తరగతి చదువుతున్న పదేళ్ల బాలిక గురువారం బయటకు వస్తుండగా సెక్యూరిటీ గార్డు అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో భయపడి పోయిన బాలిక తల్లికి జరిగిన విషయంను తెలిపింది. బాలిక తల్లిదండ్రులు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సెక్యూరిటీ గార్డుపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## చైన్ స్నాచర్‌ను పోలీసులకు పట్టించిన స్థానికులు

**నార్సింగి, ఆగష్టు 22 ప్రభాతవార్త :** కిరాణ షాపుకు వస్తువులు కొనేరదుకు వచ్చినట్లు నటించి, మహిళ మెడలోని మూడు తులాల బంగారు గొలుసు తెంచుకెళ్తున్న స్నాచర్‌ను స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. దేహశుద్ది చేసి 3.తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. వివరాలలోకి వెళితే... గండిపేట మండలం గంధంగూడ గ్రామం ఫీల్‌గుడ్‌హోం కాలనీలో వరలక్ష్మీ(55) కిరాణం షాపును నిర్వహిస్తుంది. గురువారం ఉదయం ఓ యువకుడు బైక్‌పై వచ్చి సామాగ్రి కొంటున్నట్లు నటించి ఆమె మెడలోని 3.తులాల బంగారు గొలుసు తెంచుకొని పారిపోతుండగా ఆమె వెంబడించి, దొంగ దొంగా అంటూ అరిచింది. చుట్టు పక్కల వాళ్లు అప్రమత్తమై వెంబడించి పట్టుకొని, ఆమె గొలుసును లాక్కున్నారు. దేహశుద్ది చేసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సదరు దొంగను అదుపులోకి తీసుకున్నారు. ఈ తతంగమంతా సిసి కెమెరాలలో రికార్డు అయ్యింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు తొలగించిన వ్యక్తిపై కేసు నమోదు

**పంజగుట్ట, ఆగష్టు 22 (ప్రభాతవార్త):** ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే ఉద్దేశ్యంతో ప్రభుత్వ స్థలంలో ఉన్న హెచ్చరిక బోర్డులు తొలగించారనే ఆరోపణతో ఓవ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం..షేక్‌పేట మండల తాసిల్దార్ అనితారెడ్డి షేక్‌పేట మండలం వినోభానగర్‌లోని ప్రభుత్వ స్థలంలో రాజేశ్వర్ అనే వ్యక్తి ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ భూమి రెవెన్యూ ల్యాండ్‌బ్యాంక్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్లాటును క్రమబద్దీకరించాలంటూ ఓ యువతి పేరుతో ధరఖాస్తు రాగాఅధికారులు పరిశీలించి తిరస్కరించారు. అప్పటి నుండి ఈ 200 గజాల స్థలం ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఇటీవలే రాజేశ్వర్ అనే వ్యక్తి ఈ స్థలంలో ప్రవేశించి అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించగా అధికారులు వాటిని తొలగించారు. ఫిలింనగర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వేరు వేరు ప్రమాదాల్లో ఇరువురి మృతి

**హయత్‌నగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** వేరు వేరు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కుషాయిగూడకు చెందిన పాండురంగారావు భార్య ఎన్.విజయలక్ష్మి(47) బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత పెద్దఅంబర్‌పేట సమీపంలో రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి ఎల్.బి.నగర్ వైపు స్విఫ్ట్ కారు(ఏపి40 ఎడి1566) అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మరో ప్రమాదంలో బైక్ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామానికి చెందిన ఎస్.నర్సింహ కుమారుడు మహేష్(27)బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1.40 గంటలకు నగరం నుంచి మల్కాపురంకు హోండాషైన్ బైక్‌పై వెళ్తున్నాడు. లక్ష్మారెడ్డి పాలెం సమీపంలో అతని బైక్ అదుపుతప్పి పడిపోయాడు. ప్రమాదంలో గాయాలపాలైన అతన్ని స్థానికులు హయత్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రి తరలించగా... చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డ్వాక్రా, చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం

### 40 రోజుల పాటు ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగనున్న ప్రదర్శన



ప్రదర్శనను ప్రారంభిస్తున్న తెలంగాణ హ్యాండిక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ

**ముషీరాబాద్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:** శ్రీసాయి స్వశక్తి మహిళ సాధికారత కమిటీ ఆధ్వర్యంలో డ్వాక్రా మరియు చేనేత హస్త కళా ప్రదర్శన ప్రారంభం అయింది. గురువారం సాయంత్రం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదగా ప్రారంభించబడిన ఈ ప్రదర్శన 40 రోజుల పాటు అంటే సెప్టెంబర్ 29 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో దేశంలోని పలు రాష్ట్రాల నుండి చేనేత, డ్వాక్రా మహిళలు పాల్గొంటారని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల డ్వాక్రా మరయు చేనేత కార్మికులచే తయారు చేయబడిన ఉత్పత్తులు నేరుగా ఈ ప్రదర్శనలో అమ్మకాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గద్వాల్, వెంకటగిరి, ధర్మవరం, పోచంపల్లి, ఉప్పాడ పట్టుచీరలు, చీరాల, ఖాదీ, కాటన్ ప్రింటెడ్, పోచంపల్లి బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్, మంగళగిరి కాటన్ చీరలు, వరంగల్ టవల్స్, పెడన కలంకారి, వరంగల్ దర్రీస్, భాగల్‌పూర్ సిల్క్, గుజరాత్ డిజైన్ టాప్స్, లక్నో చికాన్ వర్క్, మురాదాబాద్ బ్రాస్, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, డోర్ కర్టెన్స్, డోర్ మ్యాట్స్, స్టోన్ జ్యూవెలరీ, ముత్యాలు, 1గ్రాము గోల్డ్ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని వివరించారు. ఆసక్తి కలిగిని వారంతా తప్పకుండా ఈ ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని ఆర్గనైజర్ కంభంపాటి పద్మజ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు



శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్, కార్పొరేటర్ చేతన తదితరులు

**ఉప్పల్, ఆగష్టు 22 ప్రభాతవార్త :** రామంతాపూర్ గణేష్‌నగర్‌లోని శ్రీ రాఘవేంద్రస్వామి 353వ ఆరాధన ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, బిజెపి కార్పొరేటర్ కక్కిరేణి చేతన, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వామి వారి ఆశ్శీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఎం.ఎన్.రమేష్, విచరణకర్త బండి వినయ్, ఉపేందర్‌రెడ్డి, గురురాజా, విజయ్ విఠల్, శ్రీనివాస్‌దేశాయ్, అనుమేష్ కులకర్ణి, కేశవ్, బార్గెస్, సందీప్, అకారపు అరుణ్, భాస్కర్, గరిక సుధాకర్, రఘు, సతీష్‌గౌడ్, సచిన్, బాబు, బిజెపి సీనియర్ నేతలు తిండేరు హన్మంతరావు, గడం సాయికిరణ్, బిజెపి డివిజన్ కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డు నమోదు

**నిజాంపేట్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త**

డయాబెటిస్ మెల్లిటస్‌తో జీవిస్తున్న రోగులకు గ్లైసెమిక్ హ్యాపీనెస్ అనే కాన్సెప్ట్‌పై డాక్టర్ రెడ్డీస్ ఎండోక్రినాలజిస్టులు, డయాబెటాలజిస్టులతో కలిసి పనిచూస్తూ, డాక్టర్ రెడ్డీస్ భారత బృందం గ్లైసెమిక్ ఆనందాన్ని కొలిచేందుకు ఒక సాధనాన్ని అభివృద్ధి చేసింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చేరిన బృందం అతిపెద్ద మొజాయిక్ బ్రోచర్ (లోగో) ఇన్‌స్టాలేషన్ 162 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది, గ్లైసెమిక్ హ్యాపీనెస్ స్కేల్‌పై భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణ నిపుణుల అభిప్రాయాన్ని దానిపై పొందుపరిచారు. మధుమేహం నిర్వహణలో మానసిక సామాజిక శ్రేయస్సు పాత్రపై దృష్టిని ఆకర్షించడం ద్వారా రోగులు, వైద్యులు సంరక్షకుల్లో గ్లైసెమిక్ ఆనందం గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానిన నిర్వహించారు. 7500 కన్నా ఎక్కువ హెచ్‌సిపిలతో పంచుకున్న గ్లైసెమిక్ హ్యాపీనెస్ పరికరంతో 30వవేల మంది రోగులు ప్రయోజనం పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ హెడ్ ఇండియా బిజినెస్ సందీపన ఖండేల్వాల్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ మధుమేహ రాజధాని, భారతదేశాన్ని ప్రపంచ మధుమేహ సంరక్షణ రాజధానిగా మార్చే దిశగా తాము ప్రయత్నిస్తున్నామన్నారు. డయాబెటిస్ మెల్లిటస్ నిర్వహణకు సంపూర్ణ విధానానికి మానసిక సమాజిక కారకాలపై శ్రద్ధ ముఖ్యమైనదని, అందువల్ల గ్లిమి, రెక్లైడ్, రెక్లిమెట్, డాప్లో వంటి ఔషధాలతో కూడిన బలమైన మధుమేహం పోర్ట్‌ఫోలియోతో పాటు, గ్లైసెమిక్ ఆనందం ప్రాముఖ్యతను ప్రోత్సహించడం, రోగులు, హెచ్‌సిపిలు, సంరక్షకులలో ఈ మొదటి ఆఫ్ ద్వారా దాని గురించి అవగాహన పెంచడం మా లక్ష్యంలో భాగంగా ఈ రకమైన ప్రయత్నం చేశామన్నారు.

## బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా



ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు, రైతులు

**సరూర్‌నగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, రైతులు కార్యాలయం ఆవరణలో బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం రుణమాఫీపై బిఆర్ఎస్ డిమాండ్‌కు సంబంధించిన పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు హమీద్, బడంగ్‌పేట్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు సంరెడ్డి వెంకట్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, సొసైటీ డైరెక్టర్లు పెద్దబావి మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### అందుబాటులోకి వెన్నెముక చికిత్సల అత్యాధునిక పరికరాలు

**పంజగుట్ట. ఆగష్టు 22 (ప్రభాతవార్త):** కష్టతరమైన వెన్నుముక శస్త్ర చికిత్సలకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ విశ్వసేనరెడ్డి తెలిపారు. గురువారం బంజారా హిల్స్‌లోని స్టార్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధిక రోడ్డు ప్రమాదాలు,జీవనశైలి, పెరుగుతున్న ఊబకాయ శాతం కారణంగా ప్రజలు అధికంగా వీపు, వెన్నుముక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో చాలామంది బాధితులు తాత్కాలిక నొప్పి నివారణ కొరకు స్వల్పకాలిక ఉపశమనాన్ని అందించే నొప్పి నివారణ మందులు, ఫిజియో థెరఫీని ఆశ్రయిస్తున్నారని తెలిపారు.స్టార్ ఆసుపత్రి అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ అందుబాటులోకి తీసుకురావడం వలన మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియ ద్వారా ఇది శరీరానికి తక్కువ గాయంతో వేగంగా ఉపశమనాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, రోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త**

11కేవీ శ్రీ హోమ్స్‌ఫీడర్‌లో క్రాంతినగర్ కాలనీ, శ్రీహోమ్స్ కాలనీ, దర్బార్ ప్రధాన రహదారి బాచుపల్లి సిగ్నల్స్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.




సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మాధవ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకల పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ఉండాలి : డా.శ్యాంసుందర్ రెడ్డి




ర్యాలీ నిర్వహిస్తున్న అనిబిసెంట్ కళాశాల విద్యార్థులు, సెక్రటరీ డా. శ్యాంసుందర్ రెడ్డి

**మలక్‌పేట, ఆగష్టు 22 ప్రభాతవార్త:** ఆత్మవిశ్వాసంతో ఉండాలని అనిబిసెంట్ మహిళా కళాశాల సెక్రటరీ డా. శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన సంఘటనను నిరసిస్తూ దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబిసెంట్ మహిళా కళాశాల ఆధ్వర్యంలో భారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ డా. శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజవల్లి మాట్లాడుతూ విద్యార్థులు దేనికి భయపడకుండా ముందుకు వెళ్లాలన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో కళాశాల విద్యార్థులు ప్లకార్డులు ధరించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.రవీందర్, అనిల్, ఆద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక : డిఇ సురేష్

**మలక్‌పేట, ఆగష్టు 22 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేది శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వనస్థలిపురం సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చంపాపేట్ డివిజన్ విద్యుత్ శాఖ డీఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజీఆర్‌ఎఫ్ ఛైర్‌పర్సన్, టెక్నికల్ సభ్యులు, ఫైనాన్స్ సభ్యులు, కస్టమర్స్ ఎఫైర్స్ సభ్యులు తదితరులు హాజరవుతారని తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లుల హెచ్చుతగ్గుల వంటి సమస్య గురించి వినియోగదారులు పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈ సురేష్ తెలిపారు.

## ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేని షెడ్లు కూల్చివేత

**ఉప్పల్, ఆగష్టు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా నిర్మించిన షెడ్లను గురువారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. డిసి అంజనేయులు ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ ఎసిపి వెంకటరమణ, టిపిఎస్ సురేష్ ఆధ్వర్యంలో పలువురు అధికారులు, సిబ్బంది జెసిబి సహాయంతో పలు కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసి అంజనేయులు మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగాయత్‌లో షెడ్లకు అనుమతి లేదని, ఇప్పటికే పలు చోట్ల బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ నిర్మాణాలు చేయవద్దని సూచించారు. అనంతరం ఉప్పల్ రహదారిలో పలు చోట్ల ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డు విస్తరణ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని వినతి

**ఉప్పల్, ఆగష్టు 22 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు భూయజమానులు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్బగా జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ ద్వారా ఆస్తులు కోల్పోయారని, ఒకే రకమైన ఆస్తులకు రెండు రకాల పరిహారం చెల్లించారని, దీంతో భూనిర్వాసితులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. మొదటి విడతలో గజానికి రూ.50వేలు చెల్లించారని, తిరిగి మరికొందరికి గజానికి రూ.65వేలు చెల్లించారని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఒకే రమైన పరిహారం చెల్లించే విధంగా చూడాలని జిహెచ్ఎంసి కమిషనర్‌ను ఆదేశించాలని కోరారు. దీనిపై వేం నరేందర్‌రెడ్డి వెంటనే స్పందించి గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలికి ఫోన్ చేసి భూనిర్వాతులకు పరిహారం చెల్లించాలని ఆదేశించినట్లు తెలిపారు.కార్యక్రమంలో భూయజమానులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, పూజల ప్రభాకర్, తిక్క ప్రకాష్ పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి : భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, ఆగష్టు 22 ప్రభాతవార్త:** మూసారాంబాగ్ డివిజన్ శాతవాహననగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శాతవాహననగర్‌లోని పార్కు పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కు, ఆసుపత్రితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యుపిఎస్‌సి డాక్టర్ తరుణ్, సిబ్బంది మల్లికార్జున్, ఏడుకొండలు, మధు, నరేందర్, అపర్ణ పాల్గొన్నారు.

### గుర్రంగూడ పోస్టల్ కాలనీలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**సరూర్‌నగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని గుర్రంగూడ పోస్టల్ కాలనీలో పోచమ్మ విగ్రహావిష్కరణకార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్, జెల్లా రమేష్‌గౌడ్, నర్సింగ్‌రావు, చంద్రయ్య, గణేష్, చంద్రకుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో యుజిడి పనులకు శ్రీకారం

**సరూర్‌నగర్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ బడంగ్‌పేట్ రోమా ఎన్‌క్లేవ్‌లో, మారుతీ నగర్, బీరప్ప కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న భూగర్భ డ్రైనేజీలకు సంబంధించిన పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత కాలనీలవాసులతో కలిసి యుజిడి పనులకు శ్రీకారం చుట్టారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

## బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి తదితరులు

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవుళ్లపై ఒట్టువేసి ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పారని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గురువారం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా తెలంగాణతల్లి విగ్రహం వద్దకు చేరుకొని పాలాభిషేకం చేసి అక్కడి నుండి ఆర్డీఓ కార్యాలయంకు చేరుకొని ఆర్డీఓ బన్సిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనల పేరుతో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి సిఎం రేవంత్‌రెడ్డి చేతులు దులుపుకున్నారని, రాష్ట్రంలో ఇంకా 27 లక్షల మంది రుణమాఫీ కాని రైతులు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రుణమాఫీ పూర్తిగా అయిపోయిందని సిఎం రేవంత్‌రెడ్డి చంకలు గుద్దుకుంటుంటే స్వయంగా కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ కాలేదని ఒప్పుకున్నారని తెలిపారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది కొండంత చేసింది గోరంత అన్నారు. త్వరలోనే రైతులతో పెద్దఎత్తున రైతు గర్జన సభ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి సహాయం రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కౌలు రైతులకు రూ.12వేలు, రైతు కూలీలకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు జుబేర్‌పాషా, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశంగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, నవాజ్ మీరా, శ్రీనివాస్, కుమార్, మాజీ జెడ్‌పిటిసిలు మల్లేశం, బాలమల్లు, అర్జున్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, పాండు గౌడ్, గొడుగు స్వామి, నరేందర్, దుర్గయ్య, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్

## సిఎంకు రైతుల ఆందోళనలు కనబడడం లేదా...!?

### మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేయకుండా సంబరాలు చేసుకోవాలంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల ఆందోళనలు కనబడడం లేదా అని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ప్రశ్నించారు. గురువారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ దొంగ హామీలతో గద్దెనెక్కిందని విమర్శించారు. రుణమాఫీ కాని రైతులకు వెంటనే ప్రభుత్వం కటాఫ్ డేట్ ప్రకటించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపిపిలు లకావత్ మానససుభాష్,మాలోతు లక్ష్మీ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్, మండల అధ్యక్షులు గంగం మదన్ మోహన్‌రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధులు అయిలేని మల్లిఖార్జున రెడ్డి, సుద్దాల చంద్రయ్య, యువ నాయకులు సూరంపల్లి పర్శరాములు, కామిరెడ్డి క్రాంతిరెడ్డి, గందె చిరంజీవి, కూతాటి విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలి



ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు

**నంగునూర్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగంగౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ ఎద్ల సోమిరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్యలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నంగునూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ రైతు ధర్నా కార్యక్రమం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. రుణమాఫీతో పాటు ఆరుగ్యారెంటీలను అమలు చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసే వరకు బిఆర్ఎస్ అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేముల వెంకటరెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, నాగేంద్రంతో పాటు వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎంపీపీ హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్



శివ్వంపేటలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**శివ్వంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో రైతులను, ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణాగౌడ్ అన్నారు. గురువారం శివ్వంపేటలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి ఆదేశాలతో రైతులకు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో రైతులకు కల్లిబొల్లి మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని అన్నారు. అనంతరం రమణాగౌడ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున రాస్తారోకో, ధర్నాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, కన్నారం దుర్గేష్, బాలమణి నరేందర్, మాజీ ఎంపీటీసీ ఇందిరా శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదాగౌడ్, బాసంపల్లి రామాగౌడ్, జగన్‌రెడ్డి, నాయకులు సిల్వర్ వీరేశం, బొల్లా ఆంజనేయులు, భీమనపల్లి మురళి, నరేష్ నాయక్, ముద్దగళ్ల రాజు, సురేష్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో ఎస్సీలలోని ఏ వర్గానికి ఏ కులానికి అన్యాయం జరగదు

**తొగుట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ఏర్పాటు చేసుకోవడం ఎంత న్యాయమైనాదో ఎస్సీ వర్గీకరణ కోరుకోవడంలో కూడ అంతే న్యాయం ఉందని తొగుట మండల మాదిగ, మాదిగ ఉప కులాల వర్గాల నాయకులు బెజగామ అంజనేయులు, లింగాల మహేష్, ఎర్రోళ్ల కర్ణాకర్, మాదారంలింగం, కాసర్ల రాజు, సీతారాం మల్లేష్, కాసర్ల యాదగిరి, ఎర్ర పర్శరాములు, కాసర్ల ప్రవీణ్‌కుమార్, జేరిపోతుల నర్సింలు, మాదారం పర్శరాములు తదితరుల హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అన్ని వర్గాల ప్రజలు గౌరవించాలని కోర్టు తీర్పును గౌరవించని వారు చట్ట వ్యతిరేకులు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో యేండ్ల నుంచి పోరాటం చేస్తువచ్చారని తెలిపారు. ఎబిసిడి వర్గీకరణ కోసం మాదిగలు, మాదిగ ఉప కులాలు చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని గుర్తించి సుప్రీం కోర్టు సామాజిక న్యాయ కోణంలో ఆలోచించి తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. వర్గీకరణతో ఎస్సీలలోని ఏ వర్గానికి ఏ కులానికి గానీ అన్యాయం జరగదన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## 25న నాగసాన్‌పల్లిలో వాలీబాల్ టోర్నమెంట్

**కోట్‌పల్లి ఆగస్టు, 22 ప్రభాతవార్త;** ఈనెల 25న క్రిష్ణాష్టమి సంద ర్భంగా కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉదయం 9, గంటలకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుం దని టోర్నమెంట్ నిర్వహకులు పి, తెలిపారు, ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు కోట్ పల్లి, బంట్వారం, పెద్దెముల్, మర్పల్లి, మోమిన్‌పేట్ మండలాలకు సంబం ధించిన క్రీడకారులు పాల్గొనెందుకు ఆహ్వానించడం జరుగుతుం దన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలిపోందిన విజేతలకు మొదటి బహు మతి రూ,10000, రెండోవ బహుమతి రూ,5000, పాటు షీల్డ్ అందివ్వడం జరుగుతుందన్నారు.ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పాల్గొనెందుకు ఏంట్రీ పీజు రూ,100, చెల్లించి పేరు నమోదు చేసుకో వడానికి ఈ క్రింది నెంబర్‌లను సంప్రదించాల్సీన ఫోన్‌నెంబర్లు వై, అనిల్‌కుమార్, 9701677668, బి,బుజంగం, 8008384430, యం,రాంరెడ్డి,7981003566, కె,అనిల్, 934632350,ఈ అవ కాశాని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు,

## పంపండి ఆలయంలో కొబ్బరికాయల వేలం పాట

**కుల్కచర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త** శ్రావణమాసం సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని బండవెల్కిచెర్ల శ్రీపాం బండ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో టెంకాయల బహిరంగ వేలంపాట నిర్వహించారు. పరిశీలకులు జిల్లెలగూడ శ్రీవేంటేశ్వరస్వామి దేవాలయం కార్యానిర్వహణాధికారి శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో పంబండ ఆలయ ఈవో జి సుధాకర్ అధ్యక్షతన జరిగిన వేలంపాటలో గ్రామానికి చెందిన కంకంటి వీరప్ప రూ.2 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈవో సుధాకర్ మాట్లాడుతూ శ్రావణమాసం చివరి వారంలో నిర్వహించే జాతర ఉత్సవాలు చిన్నజాతరగా ప్రసిద్దిగాంచిందని ఈ సమయంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరి స్తారని తెలిపారు.గురువారం నిర్వహించిన వేలంపాట ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు పూర్తవుతుందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ జి నర్సమ్మ రాములు దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ అర్చకులు వేలపాటకు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

**ధారూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త** రైతులకు రుణమాఫీపై ఆంక్షలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదా రిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరు ్హలైన రైతులకు రుణమాఫీ కాకపోవడంపై మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఒకసారి వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి రైతు రుణ మాఫీ మీద నిజాలు బ్యాంకుల ఎదుట రైతుల గోసలు తెలుసుకుం టే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ సంతోష్ జైపా ల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి మహేష్ అంజయ్య పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం

**తలకొండపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త** వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాప్తిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామంలో గురు వారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు అదినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచితంగా వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అనుభవజ్ఞులైన డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 155 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీమర్ వంటి వ్యాధులకు మందులు అంజేసి తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరేష్ దరువుల శంకర్ గౌడ సంఘం తాలుకా కన్వీనర్ అశోక్ గౌడ్ ఈశ్వర్‌గౌడ్ దరువుల అశోక్ దరువుల రజనీకాంత్ పాండు దయా కర్ మనోహర్ రాములు శ్రీశైలం నవీన్ శ్రీశైలం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నానగర్‌కు చెందిన పోతు సాయి తేజకు విదేశాల్లో పై చదువుల నిమిత్తం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందజేసి నట్లు గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. నారపల్లిలోని అంజని పాఠశాలలో చదివిన విద్యార్థి పి. సాయితేజ ఉన్నత చదువుల కొరకు యుకెకు వెళ్తున్న సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపా రు. ఈ సందర్భంగా ఎస్‌వైఆర్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పేదరికాన్ని ఉన్నత చదువుల కొరకు విదేశాలకు వెళ్లడం హర్షణీయమని అన్నారు. సాయితేజను అభినందించాడు.

## బ్యాంకు సిబ్బందితో ఇబ్బంది

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బంది కల్గించకుండా రుణాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం సూచించినప్పటికి బ్యాంకుల సిబ్బంది మాత్రం రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండల రైతులు ఆరోపించారు. చిన్నశంకరంపేటలోని ఎపీజీవీబీ బ్యాంకు మేనేజర్ ఎకరాకు రూ.58వేల రుపాయల రుణం ఇస్తానని తెలుపడంతో గజగట్లపల్లి గ్రామానికి చెందిన రైతు రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. తన పేరిట 3 ఎకరాల 30 గుంటలు ఉన్నదని, పట్టా పస్ పుస్తకం సంబంధిత పత్రాలను అందించారు. రూ.1.50లక్షల రుణం మాత్రమే మంజూరు చేస్తానని మేనేజర్ రైతుకు తెలిపారు. అదేంటి సారు మీరు చెప్పిన ప్రకారం అయితే నాకు రూ.2,17,500 రుణాన్ని ఇవ్వాలని, కాని నాకు 2లక్షల రుణం ఇవ్వండని మేనేజర్‌ను బ్రతిమాలినా ఇవ్వలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మదూరుకు చెందిన ఓ రైతు ఒకరికి 1.5ఎకరం భూమి ఉంటే లక్ష రుపాయల రుణాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. బ్యాంకు వారు రైతులను ఇబ్బంది పెడుతున్నాని సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

## షెడ్యూలు కులాల యువకులకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

**కేశంపేట, ఆగస్టు 22,ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని షెడ్యూల్ కులాలకు చెందిన 20 సంవత్సరాలు పైబడిన యవకులు ఉచి తంగా డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నిరుద్యోగ యువకులకు హాకీంపేట నందు డ్రైవింగ్‌లో శిక్షణ లెస్సెన్సులు అందజే స్తారని ఆసక్తి గల యువకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయం నందు దరఖాస్తులు సమర్పించాలని ఆయన అన్నారు. దరఖాస్తుకు కావలసిన వివరాల కోసం ఎంపిడివో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు

## పాఠశాలను సందర్శించిన కామినేని ఆసుపత్రి బృందం

**తలకొండపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధి లోని మెదక్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాశాలను గురువారం హైదరా బాద్‌లోని కామినేని ఆసుపత్రి బృందం సందర్శించింది. ఉప్పల చారిట బుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెదక్‌పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన డాక్టర్ల బృందం స్థానిక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను సందర్శించి వారిని పరీక్షించారు. ఈ సం దర్భంగా వారితో ముచ్చటిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని మీరు కూడా ఉత్తమ విద్యార్థులు గా చదువును అధిరోహించి గ్రామానికి మంచిపేరు తేవాలని ఈ సంద ర్భంగా వారికి సూచించారుల. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి శోభరాణి కామినేని ఆసుపత్రి డాక్టర్లు పాఠశాల కమిటీ మాజీ సభ్యులు దరువుల శంకర్ బుచ్చిబాబు రజనీకాంత్ పాండు అశోక్ గౌడ్ ఆయాలు దరువుల జంగమ్మ చాన మౌని అలివేలు తదితరులు ఉన్నారు.

## ఎల్‌వోసి అందజేసిన నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల ఆగస్టు22,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని గల మంగళపల్లి పటేల్ గూడ గ్రామానికి చెందిన కొత్త వెంకటేష్ గౌడ్ గత కొద్ది రోజులుగా హృదయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. వైద్యానికి సరిపడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి వైద్య ఖర్చులకు నిమిత్తం ఒక లక్ష 50 వేల రూపాయల ఎల్‌ఓసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....పేద ప్రజల వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో సహాయపడుతుందని ఇంకా ఎలాంటి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే కొత్త వెంకటేష్ గౌడ్ చాలా కాలంగా హృదయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు.ఆయన వీలైనంత త్వరగా కోలుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## ఎల్ఆర్ఎస్ కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్

**ఆదిభట్ల ఆగస్టు22,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిర్వహించనున్న ఎల్ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో భాగంగా ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది.దరఖాస్తుల పరిశీలనల కోసమే ఈ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు.ఈ ఆదిభట్ల పురపాలక పరిధిలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధిత ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న ఇక్కడ తెలియజేస్తే సరైన సమా చారంతో పాటు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.సమస్యలు పరిష్కరించడానికి టౌన్‌ప్లానింగ్ అధికారి అబిబ్ ఉన్నిస,హెల్ప్ డెస్క్ ఇంచార్జీ భాస్కర్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ అసిస్టెంట్ వంశీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని నేరుగా వారిని సంప్రదించవచ్చని తెలిపారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ మైనంపల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

## కాంగ్రెస్ నాయకులు డిమాండ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, పయ్యావుల ఎల్లం, కౌన్సిలర్ రియాజుద్దీ డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటకు వస్తే సిద్దిపేటలో ఆయనకు ఏమి పని అని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావుది తోటపల్లి కాదా నీవు జహీరాబాద్ అసెంబ్లీ టికెట్ అడిగింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అధికార పార్టీలో కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొంది దళిత జాతికి చేసిందేమిటని ప్రశ్నించారు. 10 ఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేసిందన్నారు. దళితబంధు ఎంత మంది అర్హులకు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. సిద్దిపేటలో డబుల్ బెడ్‌రూంలు సైతం ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారు తప్ప అర్హులకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదలు, రైతుల, మహిళల, విద్యార్థుల, యువత సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డిదేనని తెలిపారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదేని బిఆర్ఎస్ నాయకులు ఆడుతున్న డ్రామాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## దయ్యాలు వేదాలు వల్లించినట్లు బిఆర్ఎస్ నాయకుల ధర్నాలు

### టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి

**హుస్నాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి విమర్శించారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ధర్నాలో రుణమాఫీ పొందిన నాయకులే రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు సమర్థత అప్పటి నాయకులకు లేకపోయిందని,ఇచ్చిన రుణమాఫీ హామీని 8ఏండ్లకు నెరవేర్చారని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రూ 2లక్షలు రుణమాఫీ చేసిందని ,మాఫీ కాని రైతుల వివరాలు సైతం స్వీకరిస్తూ మాఫీ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.దేశంలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ 10ఏళ్ల పాలనలో ఎందుకు పూర్తి చేసి నీరు నింపలేరని ప్రశ్నించారు.ప్రభుత్వంపై తప్పుడు ఆరోపనలు మాని ప్రజలకు కావాల్సిన అవసరాలు ఏమైనా ఉంటే ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,కౌన్సిలర్లు పద్మ,రాజు,సరోజన,లావణ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు చదువు కుంటేనే భవిష్యత్ : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

**కొమురవెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేచారేణి పాఠశాలలో చదువుతున్న ఏల్లాదాస్‌నగర్‌కు చెందిన కొంతమంది విద్యార్థులు పాఠశాలకు రావడం లేదని ఎస్ఐ రాజు దృష్టికి రావడంతో ఆయన గురువారం పాఠశాలను సందర్శించారు. ఏల్లాదాస్‌నగర్‌కు చెందిన 43 మంది విద్యార్థులకుగానూ 9 మంది పాఠశాలకు రావడం లేదని హెచ్‌ఎం ఎస్ఐకి వివరించారు.వెంటనే ఎస్ఐ రాజు ఏల్లాదాస్‌నగర్‌కు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. పిల్లలను పాఠశాలకు పంపించకుండా పనులకు పంపితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు చదువు కుంటేనే వారి భవిష్యత్ బాగుపడడంతోపాటు కుటుంబంలో వెలుగులు నిండుతాయన్నారు. పిల్లలను చదివించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. పిల్లల చదువుల కోసం ఏదైనా సహకారం అవసరం ఉంటే తన వంతుగా సహకరిస్తానని తెలిపారు. ఆయన వెంట హెచ్‌ఎం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## తాటి, ఈత వనాలు రక్షించేందుకు చర్యలు

### గౌడ సంఘం నియోజకవర్గ చైర్మన్ మార్క అనిల్

**హుస్నాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** తాటి, ఈత చెట్లను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని హుస్నాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం చైర్మెన్ మార్క అనిల్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో కల్లు గీత కార్మికులకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల పంపిణీ చేసిన ఈత,తాటి చెట్లను నాటేందుకు అనువైన స్థలాన్ని ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డితో కలసి పరిశీలించి స్థలాన్ని చదును చేయించారు.అనంతరం మాట్లాడుతూ కల్లు గీతనే వృత్తిగా నమ్ముకుని బ్రతుకుతున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.ఇందులో భాగంగానే సేఫ్టీ మోకులతో పాటు చెట్లను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నీకల్ అసిస్టెంట్ వెంకటేష్,కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు తిరుపతిగౌడ్, నాయకులు తిరుపతి, శంకర్, లింగం పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు రూ. 2 లక్షల కేటాయింపు

### కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన మున్సిపల్ పాలకవర్గం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 20వార్డుల పారిశుధ్య నిర్వహణ 2024,25 సంవత్సరానికి రూ. 2 లక్షలు కేటాయించినట్లు చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో పలు 25 అంశాలకు కౌన్సిల్ ఆమోదించినట్లు స్పష్టం చేశారు.అందులో పారిశుధ్య నిర్వహణకు 2 లక్షలు, వాహనాలు ఇన్సూరెన్స్‌ల కోసం 1 లక్ష 50 వేలు, జిపిఆర్ఎస్ సిస్టంల కోసం 90వేలు, కార్మికుల దుస్తులు, నూనె, సబ్బులు, పాదరక్షల కోసం 4లక్షలు,వైకుంఠ దామం కోసం 15లక్షలు ,వీధి ద్వీపాలు,స్థంబాల కొరకు 15లక్షలతో పాటు మరి కొన్ని అంశాలకు సైతం కౌన్సిల్ తీర్మానం ఆమోదించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జునగౌడ్ ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22,ప్రభాతవార్త:** మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి శ్రీహరి చెందిన ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. అలాగే ఇదే గ్రామానికి చెందిన బాలమ్మ పక్షవాతంతో బాధపడుతుంది. వారి కుటుంబానికి హమ్మద్ అక్బర్ తండ్రి హుస్సేన్ జ్ఞాపకార్థంరూ.5వేల రుపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అక్బర్ మాట్లాడుతూ తాను సంపాదించిన దాంట్లో నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మించి రైతుల పంట పొలాలు కాపాడాలి

**తొగుట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మల్లన్నసాగర్ పంపు హౌజ్ నీరు నూతన పంపు హౌజ్ సీపేజ్ నీరు రైతు పొల్లలకి రావడం వలన పంట నష్టం జరుగుతుందని ఎస్సీ కాలనీలోకి నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్నారని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి గ్రామస్తులు గురువారం తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి నూతన డ్రైనేజీ నిర్మించి పంట పొలాలను కాపాడాలని అధికారులను కోరారు. దీంతో ఈఈ వేణుగోపాల్, డీఈ రమేష్‌లు నూతన డ్రైనేజీ నిర్మాణ కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరలోనే నూతన డ్రైనేజీ నిర్మించి రైతుల పంట పొలాల్లోకి నీరు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జేఈ ప్రవీణ్, రైతులు శంకర్, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, గోపాల్ యాదగిరి, భాస్కర్, స్వామి, బాల్‌రెడ్డి, ప్రశాంత్, మల్లయ్య, స్వామి తదతరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ నిర్మాణం కోసం పనులను పరిశీలిస్తున్న దృశ్యం



ఎంపీడీవో కృష్ణవేణికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## సంగాయిపేట తండాలో నీటి సమస్యను పరిష్కరించండి

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండలంలోని సంగాయిపేట గిరిజన తండాలో మూడు నెలల నుండి నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణవేణికి గురువారం గ్రామ మాజీ సర్పంచి మాజీ పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ వినతిపత్రం అందజేశారు. మూడు నెలల క్రితం తండాకు నీటి సరఫరా అయ్యే మిషన్‌భగీరథ పైప్‌లైన్ పగలిపోవడంవల్ల నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. అలాగే వాటర్ ట్యాంక్‌కు సంబంధించిన మోటార్ కాలిపోయిందని, దాన్ని బాగుచేయాలని అన్నారు. తండాలో తీవ్ర నీటిఎద్దడి ఉందని, తండా వాసులు నీళ్ల కోసం వ్యవసాయ బోరు బావులను ఆశ్రయిస్తున్నారని మాజీ సర్పంచి పాశం మానస శ్రీనివాస్ రెడ్డి, పుర్ర ప్రభాకర్‌లు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, కాశీ, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టులోకి వరద నీరు

**సిర్గాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద నీరు చేరుకుంటోందని ఏఈ సూర్యకాంత్ తెలిపారు. మూడు రోజుల నుంచి ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి 125 క్యూసెక్కులు వరద నీరు చేరిందన్నారు. ప్రాజెక్టు పూర్తిసామర్థ్యం 1493 అడుగులుకాగా ప్రస్తుతం 1484 అడుగుల వద్ద నీరు స్టోరేజ్ ఉన్నట్లు ఏఈఓ సూర్యకాంత్ వివరించారు. ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గంగ్లూర్‌లో కమ్యూనిటీ సైన్స్ ఎగ్జిబిషన్



గొంగ్లూర్‌లో కమ్యూనిటీ సైన్స్ ఎగ్జిబిషన్ దృశ్యం

**పుల్కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొంగ్లూర్‌లో గురువారం కమ్యూనిటీ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని గాంధీ కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించారు. విద్యార్థులు, రైతుల సమక్షంలో గ్రామంలోని ప్రభుత్వ సంస్థలు అయిన పశువుల ఆసుపత్రి, అంగన్‌వాడి కేంద్రాలు, గ్రామ పంచాయితీ కార్యాలయం, వాటర్‌ట్యాంక్, హెల్త్ సెంటర్, మంజీరా మహిళా సంఘం (ప్రాజెసింగ్ యూనిట్), గ్రామీణ వ్యవసాయం ముగ్గులతో, చిన్న చిన్న లఘు బొమ్మలతో ప్రతిబించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చైతన్య, చౌటకూర్ మండల వ్యవసాయ అధికారి ప్రవీణ, రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకం రుణమాఫీ : మాజీ ఎంపిటిసి



మాట్లాడుతున్న మాజీ ఎంపిటిసి పండరినాథ్

**నాగల్‌గిద్ద, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతలలో రైతులకు ఏకకాలంలో రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మకంగా నిలుస్తుందని దామరగిద్ద మాజీ ఎంపిటిసి సభ్యులు పండరినాథ్ సెరికరి అన్నారు. గురువారం నాగల్‌గిద్దలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తుంటే ఓర్వలేని బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొట్టేలా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం విడ్డూరమన్నారు. పలు సాంకేతిక కారణాలతో కొందరికి రుణాలు మాఫీకాలేదని, కానివారి వివరాలు తెప్పించుకుంటున్నా బిఆర్ఎస్ నాయకులు ఓపికలేకుండా ఆందోళనలు చేయడం తగదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా మండలానికి వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌ను రైతులు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

## బదిలీ ఏఈఓలను సన్మానించిన రైతులు



బదిలీపై వెళుతున్న ఏఈఓలను సన్మానిస్తున్న రైతులు

**నాగల్‌గిద్ద, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్ద, మండలంలోని మోర్గి క్లస్టర్‌లలో ఏఈఓలుగా సేవలు అందించిన మహిపాల్, నాగేష్ బదిలీ కావడంతో గురువారం మోర్గి రైతువేదికలో రైతులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. విధినిర్వహణలో పంటల సాగుకు తమకు సూచనలు, సలహాలు అందించారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన అధికారికి సన్మానం

**కంగ్టి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల పరిదిలోని కంగ్టి వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన ఎంఏఓ ప్రవీన్‌చారిని ఫర్టిలైజర్ దుకాణా యజమానులు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా మండలంలో ఉంటూ ఎప్పటికి గ్రామంలో తిరుగుతూ మాకు అన్నివిధాలుగా సలహాలు ఇచ్చేవారని రైతులు పేర్కొన్నారు. రైతుబంధు, బీమావంటి పథకాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించే వారన్నారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ యూనియన్ అధ్యక్షులు రమేష్ సౌకరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు తప్పకుండా ఉంటాయన్నారు. కష్టపడే వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్ రమేష్‌సేట్, ఉమకాంత్, నర్సా రెడ్డి, సురేష్ పాటిల్, రాజుసట్, దేశ్‌ముక్, స్వామి, శ్యామ్, ఆకాష్, రాజు, భవాని, విజయ్‌కుమార్, బస్వరాజ్, పండరి, రమేష్ పాల్గొన్నారు.



ప్రవీణ్‌చారిని సన్మానిస్తున్న ఫర్టిలైజర్ దుకాణ యజమానులు



గుమ్మడిదల చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నేతలు, రైతులు



సంగారెడ్డి తహసీల్దార్‌కార్యాలయంఎదుట ధర్నాచేస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



జహీరాబాద్ రైతు ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



కొమురవెల్లి ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి



వెల్దుర్తిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొల్చారంలో రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రైతులందరికి రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేయాలి

**రామచంద్రాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాలకు సంబంధించి ఎలాంటి ఆంక్షలు విధించకుండా 2 లక్షల వరకు మాఫీచేయాలని బిఆర్ఎస్ నేత వి ఆదర్శ్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ పిలుపుమేరకు మండల కేంద్రమైన గుమ్మడిదల బస్టాండ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డి చేసిన హామి మేరకు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే అందరికి రుణాలను మాఫీ చేయకుండా ఆంక్షలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం మోసం చేయడం కాదా అని ఆమె ప్రశ్నించారు. అర్హులైన రైతు లకు రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు బ్యాంకులు, వ్యవసాయ కార్యాలయాలు కిక్కిరిపోతున్నాయని, ఫలితంగా రైతులు, బ్యాంకు, వ్యవసాయ అధికారులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యాంకుల్లో రూ. 2 లక్షల రుణాలు ఉన్న రైతులకు మాఫీచేయాలని ఆదర్శ్‌రెడ్డి డిమాండ్‌చేశారు.

**సంగారెడ్డి పట్టణంలో...**

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఎలాంటి ఆంక్షలు విధించకుండా రైతులకు పంట రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీచేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల రుణాలను ప్రభుత్వం తూతూ మంత్రంగా మాఫీ చేసి అందరికీ చేసినట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని మండిపడ్డారు. అర్హులైన రైతుల్లో 25శాతం మంది రుణాలు మాఫీ కాలేదని గుర్తుచేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, మందుల వరలక్ష్మి, మనోహర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, పాండు, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి, ఖాజాఖాన్, మధుసూదన్‌రెడ్డి, మ్యాకం విఠల్, ఆంజనేయులు, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు, వీరేశం, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త:** పంట రుణాలు 2 లక్షలు ఉన్న రైతులందరికి వెంటనే మాఫీ చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్‌చైర్మన్ మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన హామి మేరకు రైతులందరి రుణాలను వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతులను మోసం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 9న 2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 49వేల కోట్లు రుణాల మాఫీకి విడుదల చేయాల్సి ఉండగా ఇంత వరకు 7వేల కోట్లనే మాఫీ చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, న్యాల్‌కల్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, మున్నూర్ రవీందర్, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మోహియుద్దీన్, నాయకులు నామ రవికిరణ్, అబ్దుల్లా, నర్సింహారెడ్డి, బొగ్గుల సంగమేశ్వర్, నారాయణ, వెంకటేశం, నర్సింహా గౌడ్, మంజుల, అనుషమ్మ, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, ఆగస్టు 22ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసిందని, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, యువత విభాగం అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కొల్చారంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రైతులతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కొల్చారం డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంపల్లి గౌరీశంకర్ గుప్త ఆరు గ్యారంటీలు అని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని, లేనిపక్షంలో రుణమాఫీ అయ్యేవరకు రైతుల పక్షాల పోరాడతామన్నారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, నాగూరి మనోహర్, కొమ్ముల యాదాగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, కాశీనాథ్, వినోద్ నాయక్, రవితేజారెడ్డి, రవీందర్, సందీప్, బాగారెడ్డి, శ్రీనునాయక్, గుడాల నర్సింలు, ముత్యం ప్రవీణ్ కుమార్, గ్యాస్ కృష్ణ, తుక్కాపూర్ ఆంజనేయులు, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం అధిష్టానం పిలుపు మేరకు రైతుల రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్య క్షులు అశోక్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ చందర్‌గుప్త, మాజీ సర్పంచి శంకర్‌రెడ్డి, శేఖర్, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, చల్లా మహేష్, శ్రీధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మహిళా నాయకులు ముక్తాబాయి, రమేష్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

**కొమురవెల్లి(చేర్యాల), ఆగస్టు 22, ప్రభాతవార్త :** రైతులకు ఎలాంటి షరతులు లేకుండా వెంటనే పూర్తి స్థాయిలో రుణా మాఫీచేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణంలో గురువారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళ్‌మిట్ట మండలాల రైతులు, బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పడం తప్ప చేసింది మాత్రం ఏమిలేదన్నారు. రైతులను రుణమాఫీలో ప్రభుత్వం పూర్తిగా మోసం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కృష్ణను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## తహసీల్దార్ కృష్ణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**వెల్దుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల నూతన తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కృష్ణను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు ఆముద ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**శివ్వంపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన చ్చినోళ్ల వినోద్ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకింది భిక్షపతి, కంటు రాజు, కుంట లింగం, చింతకింది పోచం, పెద్దగొల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాంతాపూర్ విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**వెల్దుర్తి, ఆగస్టు 22ప్రభాతవార్త:** మాసాయిపేట మండలంలోని రామాంతాపూర్ తండా ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంల జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, గ్రామ తాజా మాజీ సర్పంచి గోపి పాల్గొన్నారు.

## ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**వర్గల్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారుతో ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయిన వ్యక్తిని గౌరారం పోలీసులు పట్టుకున్నారు. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ పట్టణానికి చెందిన చిక్కుడు కిరణ్(30) మంగళవారం రాత్రి గౌరారం వద్ద ఫ్లెక్సీలు కడుతూ రాజీవ్‌రహదారి దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా సిద్దిపేట, ప్రజ్ఞాపూర్, గౌరారం, అలియాబాద్ చౌరస్తా, ఓఆర్ఆర్ టోల్ గేట్ వద్ద గల సిసి కెమెరాలను పరిశీలించి ప్రమాదానికి కారణమైన వాహనం ఎర్టిగా కారుగా గుర్తించారు. ములుగు మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీకి ఎందిన రవికిరణ్ కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఆక్సిడెంట్ చేసి ఆపకుండా పారిపోతే చట్టరీత్యా మరింత తీవ్రమైన నేరం అవుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులు పారిపోకుండా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలిపారు. కాగా ప్రమాదం చేసి పారిపోయిన కారును, నడిపిన వ్యక్తిని చాకచక్యంగా గుర్తించి పట్టుకున్న గౌరారం ఎస్ఐ, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించినట్లు తెలిపారు.



ప్రమాదానికి కారణమైన వ్యక్తిని, కారును చూపుతున్న ఎస్ఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

## పుస్తెలు, మెట్టెలు అందజేసిన బిజెపి నాయకులు

**వెల్దుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో బోయిన కిష్టయ్య, లక్ష్మీ దంపతుల కూతురు లావణ్య వివాహం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్‌రెడ్డి సహకారంతో బీజేపీ నాయకులు పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భరత్‌రాజ్, బీజేపీ మండల మాజీ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు నవీన్, యుగేందర్, నాగరాజు, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, ఆగస్టు 22 ప్రభాతవార్త:** బీజేపీ నాయకులు వాల్దాస్ రాధ మల్లేష్‌గౌడ్ సహకారంతో కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామానికి చెందిన మంగలి దేవమ్మ, పెంటయ్య దంపతుల కుమార్తె లావణ్య వివాహానికి పుస్తె మెట్టెలు బీజేపీ మండల అధ్యక్షులు పాతూరు దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, ఎనగండ్ల బూత్ అధ్యక్షులు మంగలి లింగం, కోరబోయిన శివ, మహేష్ యాదవ్, కుసంగి శ్రీశైలం, ఏగొండ, బీరప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో దోమల మందు స్ప్రే

**చౌటకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం రాత్రికి దోమల మందును పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్ స్ప్రే చేయించారు. వానాకాలం కొనసాగుతున్నందున సీజనల్ వ్యాధులబారిన పడకుండా దోమలను నివారించేందుకు స్ప్రే చేయించామని కార్యదర్శి పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వాడలో దోమల మందును స్ప్రే చేయంచామని, ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సందీప్‌గౌడ్ గ్రామస్థులక సూచించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**మనూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, మాజీ లెఫ్టినెంట్ జనరల్ హరిప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ధన్వార్, ఇస్లాంపూర్, ఉసిరికపల్లి, రాయిపల్లి గ్రామల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు, పండ్లను పంపిణి చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం పట్ల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భవిష్య భారత్ సభ్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

### జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 22,ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. శాలిపేట గ్రామానికి చెందిన యువకుడు శాంతి కుమార్ డెంగ్యూతో బుధవారం మృతి చెందగా అప్రమత్తమైన వైద్య సిబ్బంది గురువారం గ్రామంలో ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. వైద్య శిభిరాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో 4 వైద్య బృందాలుగా విభజించి ఇంటింటి సర్వేను నిర్వహించామని తెలిపారు. 273 ఇండ్లను పరిశీలించి నిల్వ ఉన్న నిటిని తొలగించామని, జ్వరంతో బాధపడుతున్న వారికి మందులను అందించామన్నారు. ఎవరైనా దగ్గు,జ్వరంతో బాధపడుతుంటే డెంగ్యూ,మలేరియా వైద్య పరిక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. యువకుడి కుటుంబం మెదక్‌లో ఉన్నప్పటికి దహన సంస్కారాలు గ్రామంలో నిర్వహిస్తారని, ప్రజల ఆరోగ్యరిత్యా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జిల్లా మలేరియా అధికారి విజయేందర్, మండల వైద్యాధికారి సాయిసిందూ గ్రామంలో పర్యటించి మురుగు కాల్వల వెంబట దోమల నివారణ మందును పిచికారి చేయించారు. జిల్లా కీటక జనత వ్యాదుల అదికారి నవీన్, ఎంపీడీవో దామోదర్, ఎంపీవో గిరిజ, వైద్యులు హృదయ్, సిహెచ్‌వో యాదగిరి రావులు, వైద్య సిబ్బంది పాల్గోన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి శ్రీనివాస్



నమూనాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## మాసాయిపేటలో జాతీయ అంతరిక్ష దినోత్సవం

**వెల్దుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్-3 నమూనాల ప్రదర్శన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిగా ప్రవీణ

**చౌటకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల వ్యవసాయ అధికారిగా ప్రవీణను నియమిస్తూ అధికారులు ఉత్వర్వులు జారీ చేశారు. జహీరాబాద్ మండల ఏఈఓగా విధులు నిర్వహించిన ప్రవీణను సాధారణ బదిలీలో భాగంగా చౌటకూరు మండలానికి బదిలీ చేశారు. ఇదిలా ఉండగా పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట ఏఈఓ చిట్కుల్ ప్రశాంత్ కోహీర్ మండలానికి, పెద్దారెడ్డిపేటకు భగేష్‌ను నియమించారు. గొంగ్లూర్ ఏఈలోగా సేవలు అందించిన మనిషా హత్నూర్ మండలానికి బదిలీ చేశారు. గొంగ్లూర్‌కు ఇంత వరకు ఏఈఓను అధికారులు నియమించలేదు.

## మృతులు కుటుంబాన్ని పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పాటు శేరిలా, కుకునూర్ గ్రామాల్లో మృతి చెందిన కుటుంబ సభ్యులను గురువారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. వెల్దుర్తిలో అనారోగ్యంతో మృతి చెందిన కర్రె ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులను, అలాగే శేరిలా గ్రామంలో మృతి చెందిన బండ దుర్గమ్మ కుటుంబ సభ్యులను, మండలంలోని కుకునూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బొప్పిడి నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, నాయకులు మల్లేశం, అవుసుల మల్లేశం, కిషన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**చిన్నశంకరంపేట,ఆగస్టు 22,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేస్తున్నారని చందంపేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. గత కొంత కాలంగా పాఠశాలలో అదనపు గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న భవనానికి మరమ్మత్తులు చేపడితే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని, తోటి ఉపాధ్యాయులతో మాట్లాడి మరమ్మత్తులు చేయించాలని నిర్ణయించుకున్నారు. మాజీ సర్పంచి శ్రీలత, మాజీ ఎంపీటీసీ శివకుమార్ ఉపాధ్యాయుల సహకారంతో భవనానికి మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చి గురువారం నాడు ప్రారంభించారు. భవనం అందుబాటులోకి రావడంతో మూడు తరగతుల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, భవన మరమ్మత్తులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## సుల్తాన్‌పూర్‌లో వ్యక్తి అదృశ్యం

**చౌటకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బొర్ర ప్రసాద్ అదృశ్యమైనట్లు సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ భాస్కర్ కథనం ప్రకారం... ఈ నెల 18వ తేదీన ఉదయం 9 గంటల ప్రాంతంలో సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న బాలాజీ క్లినిక్‌లో వార్డ్‌బాయ్‌గా పని చేయటానికి వచ్చి తిరిగి ఇంటికి చేరుకోలేదన్నారు. ప్రసాద్ కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద ఆచూకి కోసం విచారించినా ప్రయోజనం లేకపోయింది. తల్లి బుర్ర శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్ తెలిపారు. ప్రసాద్ ఆచూకి తెలిస్తే 08455-276333/8712656718కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఇన్స్‌పెక్టర్ భాస్కర్ వివరించారు.